క్లుప్తంగా

విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలి



వాజేడు: విశ్వకర్మలంతా ఐక్యంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాకర్ల పూడి విక్రాంత్ అన్నారు. మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐదు రంగుల (విశ్వకర్మల ఐదు కుటుంబాలకు ప్రతీకగా ఏర్పాటు చేసిన) జెండాను ఎగురవేశారు. విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారితో పాటు విశ్వకర్మ నాయకులు మాట్లాడుతూ.. విశ్వకర్మల సమస్యల కోసం అందరు కలిసి నడవాలన్నారు. సమాజానికి సౌకర్యాలను సమకూర్చిన ప్రదాత విశ్వకర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వడ్లూరి షణ్ముఖాచారి, కల్లూరి వినోద్, ములుక నూరి బాబు, కిష్టాది భాను ప్రకాష్, రాము, సాంబమూర్తి, కొత్త గట్టు శ్రీను తదితరులు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మహదేవపూర్: మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుడల కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహనచారి, ఆరెందుల అంకన్న, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దేవరావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



మల్హర్: భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్ల గ్రామంలో ఆదివారం భారత జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా గిట్ల మల్లారెడ్డి, బీజేవైఎఫ్ మండల అధ్యక్షుడిగా మేక సంజుయాదవ్, బీజేఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా పులిగంటి ప్రణీత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు వెన్నంపల్లి మహేష్, ఎలుబాక సూజత, బీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్, బీఆర్ఎస్ నాయకులు గోనే శ్రీనివాసరావు, తాజొదీన్, అయ్యూబ్‌ఖాన్, నర్సయ్య, రాజమణి, చంద్రకళ, రామన్న, రఘువరన్, గణేష్, సందీప్, వంశీ, సా యికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

కలప స్వాధీనం



పలిమెల: మండలంలోని దమ్మూరు బీట్ పరిధిలో సుమారు రూ.30 వేల విలువ చేసే రెండు టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు బీట్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి సుధీర్‌యాదవ్



ఏటూరునాగారంలో జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ రామ్మూర్తి



ఏటూరునాగారం: ఎంపీడీఓ కార్యాలయంలో..



జాతీయ సమైక్యతా వేడుకలు

ములుగు: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి జెండా ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ సమక్షంలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్ జెండాను ఆవిష్కరించారు. నిజాం ప్రజల రాచరిక పాలన, వీలినాంతరం కలిగిన స్వేచ్ఛపై మాట్లాడారు.

ఏటూరునాగారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏటూరునాగారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అంతటి విజయ, స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి, రొయ్యూర్‌లో సర్పంచ్ సమత, రామన్నగూడెంలో సర్పంచ్ కృష్ణ, శివాపురంలో దేవేందర్ జాతీయ జెండాలను ఎగురవేసి గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రలోని బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టన అధ్యక్షుడు ఎండి ఖాజాపాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, తుమ్మ మల్లారెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి స్వప్న, కోట నర్సింహులు, సర్దార్ పాషా, సమ్మయ్య, భాస్కర్, కావిరి కృష్ణ, స్వరూప, సప్పిడి రాంనర్సయ్య, రంజిత్, ముత్తయ్య, బోజారావు, రామకృష్ణ, వావిలాల రాంబాబు, బట్టు రమేష్, లక్ష్మణ్, అబీద్, మహేష్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: సమైక్యతా దినోత్సవంలో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఎగురవేయగా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ ఎగురవేశారు.

వెంకటాపురం(కె): మడలంలో ఘనంగా జాతీయ సమైఖ్యతా వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ నల్లెట్ల సృజన్ కుమార్ మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాయలంలో ఉప సర్పంచ్ దేవరకొండ ధనలక్ష్మి ఐసీడీఎస్ కార్యాయలంలో సీడీపీఓ శిరీష జెండాను ఎగురవేశారు.



ములుగు: జెండాకు వందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

మంగపేట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపెల్లి వీరస్వామి, ఎంపీడీఓ కార్యలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవికుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ తోట రమేష్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



ఏటూరునాగారం: శివాపురంలో..



వాజేడులో..



వెంకటాపురం(కె)లో..



మంగపేట: మండలపరిషత్ కార్యాలయంలో..

విమోచన దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ములుగు రూరల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జిల్లాకేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను విమోచనదినంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, భూక్య జవహర్‌లాల్, సాంబశివ, రవిరెడ్డి, ఉత్తమ్‌కుమార్, స్వరూప, రాకేష్‌రెడ్డి, గాజుల కృష్ణ, పరమేశ్వర్, కొత్త సురేందర్, ఇమ్మడ ఇరాకేష్, కవిరాజ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

ఏటూరునాగారం: అనారోగ్యంతో మంచాన పడి కొట్టుమిట్టాడుతున్న కుటుంబానికి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ దాతల సహకారంతో రూ.25 వేలను ఆదివారం అందించారు. మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కోరుకొప్పుల సత్యం కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తూ అనారోగ్యానికి గురయ్యాడు. అతడి భార్య ప్రైవేట్ పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తుంది. వారికి పూట గడవక అనేక ఇబ్బందులు పడుతూ ఉండడంతో గమనించిన బ్లడ్ డోనర్స్ దాతల నుంచి వచ్చిన నగదును ఆ కుటుంబానికి అందించారు. బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, సతీష్, సుమన్, అజారుద్దీన్, హరీష్, సంతోష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



ఎస్ ఎస్ తాడ్వాయి: సమ్మెలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఎస్ఎస్‌తాడ్వాయి: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీల జిల్లా కార్యదర్శి సమ్మక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్లు నిరధిక సమ్మెలో ఆమె మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా అంగన్‌వాడీలపై నిర్లక్ష్యం చూపుతోందన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జమునారాణి, అంగన్‌వాడీ టీచర్లు సరిత, ఆదిలక్ష్మీ, సుజాత, ఇర్ప రజిత, రుక్మిణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మోకాళ్లపై నిలబడి నిరసన

ములుగు రూరల్: అంగన్‌వాడీలు కనీస వేతనం అమలు చేయాలని యూనియన్ అధ్యక్షురాలు పద్మరాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు ఏడవ రోజు సమ్మెలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మోక్షారాణి, రేణుక, భాగ్యలక్ష్మీ, విజయ, అనసూయ, కలప్న, రాధిక, మానస, బాణమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష

ములుగు: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఆదివారం ఉద్యోగులు పానీపూరి అమ్మతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మద్దతుగా హాజయిన ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సమగ్రశిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, వేతన స్కేల్‌ను అమలు చేయాలని కోరారు. టీపీఆర్టీయూ అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి రవి, మండల అధ్యక్షుడు నటరాజ్, రాష్ట్ర కార్యదర్శి రామన్న పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కంచు ప్రభాకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విష్ణు, పాడియా కుమార్, చిరంజీవి, రవికుమార్, లక్కి రవి, నర్సింగ్, భిక్షపతి, యశోద, తిరుమల, మౌనిక పాల్గొన్నారు.



పానీ పూరి అమ్ముతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



చిన్నారితో కేక్ కట్ చేయిస్తున్న నాయకులు

ములుగు రూరల్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద చిన్నారితో కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాలనలో భారత దేశాన్ని విశ్వగురువుగా చూపిన ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీదేనని అన్నారు. కరోనా సమయంలో భారతదేశంలో ఉచితంగా వ్యాక్సిన్ అందించడమే కాకుండా 30 దేశాలకు వ్యాక్సిన్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, భూక్య జవహర్‌లాల్, సాంబశివ, రవిరెడ్డి, ఉత్తమ్‌కుమార్, స్వరూప, రాకేష్‌రెడ్డి, గాజుల కృష్ణ, పరమేశ్వర్, కొత్త సురేందర్, ఇమ్మడ ఇరాకేష్, కవిరాజ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఐటీడీఏ డీడీని బదిలీ చేయాలి



మాట్లాడుతున్న గణేష్, శ్రీకాంత్

ఏటూరునాగారం: పలు ఆరోపణలను ఎదుర్కొంటున్న ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచంను వెంటనే బదిలీ చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నిబెల్లి గణేష్, జిల్లా అధ్యక్షుడు దబ్బగట్ల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో ఆయన మాట్లాడారు. గిరిజన విద్యను బలోపేతం చేయాల్సిన డీడీ స్థాయి అధికారి బాధ్యత లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఇటీవల చిరుతపల్లికి చెందిన సర్పంచ్ నర్సింహమూర్తి తన గ్రామం పరిధిలో ఓ ఉపాధ్యాయుడిని ఇవ్వాలని డీడీని ప్రశ్నించినందుకు ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఇలాంటి డీడీని ఎప్పుడు చూడలేదన్నారు. ఈ విషయంపై కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబైన గణేష్ మండపాలు



రామాలయంలో మండపాన్ని అలంకరిస్తున్న నిర్వాహకులు



వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండలంలోని వినాయక చవితి ఉత్సవాలకు కమిటీ సభ్యులు మండపాలను వివిధ అకృతులతో అలంకరిస్తున్నారు. నేడు(సోమవారం) జరిగే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, మండపాల నిర్వాహకులు మండల కేంద్రం నుంచి వినాయకులను భారీగా తరలిస్తున్నారు. వివిధ వాహనాల్లో యువకులు, చిన్నారులు వారి స్థోమతనుబట్టి విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకెళ్లడంతో సందడి నెలకొంది. మండల కేంద్రంలోని రామాలయం, శివాలయం, సాయిబాబా ఆలయం, బొడ్రాయి, తదితర ప్రాంతాల్లో సుందరమైన మండపాలను తీర్చిదిద్దుతున్నారు. పలు రకాల పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు భక్తులు, మహిళలు పోటీపడ్డారు.



5వ వార్డులో మండపం వేస్తున్న చిన్నారులు



డెకరేషన్, పూజా షాపు వద్ద భక్తుల సందడి

పొదెం కృష్ణ ప్రసాద్‌కు ఘన సన్మానం

ములుగు: కన్నాయిగూడెం స్కూల్ అసిస్టెంట్ పోదెం కృష్ణ ప్రసాద్ స్వచ్ఛంద పదవీ విరమణ సభను ఆదివారం జిల్లాకేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి లక్ష్మణ్‌బాబు హాజరై కృష్ణ ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ..పోదెం కృష్ణ ప్రసాద్ మృదుస్వభావి అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసీ సంఘాలు, ఏజెన్సీలో పోదెంకు మంచిపేరు ఉందని అన్నారు. అలాగే ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ.. పోదెం జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయం అని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీలు శ్రీదేవిసుధీర్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గల్లగట్టు సంజీవ, ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు మాడుగుల నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయ సంఘం జేఏసీ అధ్యక్షుడు మదుసూధన్, బాబురావు, హట్కర్‌సమ్మయ్య, ములుగు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అన్నవరం రవికాంత్, కళాకాలు విజయ్, భిక్షపతి ఉన్నారు.



అభినందిస్తున్న లక్ష్మణ్‌బాబు, బడే నాగజ్యోతి

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ములుగు: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న అశోక్



వెంకటాపురం(కె)లో..

ములుగు: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో కాంగ్రెస్ నేత సోనియా గాంధీ పాల్గొననున్న విజయభేరి సభకు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. ముందుగా ఆయా మండలానికి నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు ఎల్లావుల అశోక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సుమారు 250 వాహనాల ద్వారా ములుగు నుంచి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఆయూబ్‌ఖాన్, మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాలరవి, బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, అప్సర్‌పాషా, మైల జయరాంరెడ్డి, చిటమట రఘు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలం నుంచి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రమణ, రమేష్, ఎంపీటీసీ గార్లపాటి రవి, పార్థసారథి, తదితరులు ఉన్నారు.

బహుమతుల అందజేత



డ్రా తీస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రం సుభాష్ కాలనీలోని సుమంగళి సారీస్‌సెంటర్ యాజమాన్యం రూ.2000ల కొనుగోలుపై ఒక ఫ్రీ గిఫ్ట్ కూపన్ ప్రకటించి అమ్మకాలు నిర్వహించారు. కాగా, ఆదివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా డ్రా తీశారు. డ్రాలోని విజేతలకు సారీ సెంటర్ యాజమాని భాస్కారి సుధాకర్‌తో కలిసి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్ మురళిదర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలురాజు, నర్సింహాచారి, మచ్చ భద్రయ్య పాల్గొన్నారు.